జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
16 ఆదివారం, ఆగస్టు 2026 పేజీలు:09







## త్యాగధనుల ఆశయ సాధనే మన ముందున్న కర్తవ్యం

- సామాజిక రుగ్మతల నిర్మూలనకు ప్రజల్లో చైతన్యం అవసరం: మంత్రి జూపల్లి కృష్ణారావు

08లో

## పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించడమే

### ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ఫుడ్ సెక్యూరిటీ స్మార్ట్ కార్డులతో పారదర్శకంగా రేషన్ సరఫరా
- ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్న బియ్యం అందిస్తున్న ప్రజా ప్రభుత్వం



మంత్రి వాకిటి శ్రీహరి



నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)

పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని,పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందించడమే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య శాఖ, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో వినియోగదారుల వ్యవహారాలు, ఆహార పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మిగతా 2 లో



## అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఆగస్టు 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

అర్హులైన ప్రతి కుటుంబానికి తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణను నిరంతర ప్రక్రియగా చేపట్టిందని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం జోగులాంబ గద్వాల జిల్లాలో అట్టహాసంగా ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

మిగతా 2 లో

## స్మార్ట్ రేషన్ కార్డులతో పారదర్శకంగా రేషన్ పంపిణీ

- లబ్ధిదారులకు సేవలు మరింత సులభతరం..

అవినీతికి తావులేని వ్యవస్థకు శ్రీకారం : మంత్రి జూపల్లి కృష్ణారావు

11లో

మొదటి పేజీ తర్వాత

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలోని సుమారు 1.90 లక్షల రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో దేశంలోనే తొలిసారిగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టడం గర్వకారణమన్నారు.జిల్లాలో తొలివిడతగా 150 మంది లబ్ధిదారులకు కార్డులను అందజేస్తున్నామని,మిగిలిన లబ్ధిదారులకు 15 రోజుల్లోగా ఆయా రేషన్ షాపుల డీలర్ల ద్వారా సర్పంచులు,గ్రామ కార్యదర్శుల సమక్షంలో కార్డులను అందజేస్తామని తెలిపారు.అర్హులైన నిరుపేద కుటుంబాలు కొత్త రేషన్ కార్డుల కోసం మీ-సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం దుర్వినియోగం కాకుండా టీ-రేషన్ యాప్ ద్వారా రేషన్ బియ్యం పంపిణీని పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రేషన్ షాపుల ద్వారా అందించే బియ్యాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని,బియ్యాన్ని దుర్వినియోగం చేసే వారిపై పీడీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ,స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించడం సంతోషకరమన్నారు.రేషన్ డీలర్ల అవినీతికి ఆస్కారం లేకుండా ప్రతి కుటుంబానికి రేషన్ బియ్యం పారదర్శకంగా అందించేలా కొత్త కార్డులను రూపొందించారని తెలిపారు. రెవెన్యూ అధికారులు,రేషన్ షాప్ డీలర్లు ప్రతి లబ్ధిదారుడి ఇంటికి కార్డులను చేరవేయాలని సూచించారు.అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ,ప్రజలకు రేషన్ బియ్యం పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో రూపొందించిన స్మార్ట్ రేషన్ కార్డులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి లబ్ధిదారుడికి అందించాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర గొర్రెలు,మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించడం అభినందనీయమన్నారు.గత 12 ఏళ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న పేద ప్రజలకు వారి అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు.కొత్త కార్డులను ఆకర్షణీయంగా రూపొందించి లబ్ధిదారులకు అందిస్తున్నామని,ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకుం టామని పేర్కొన్నారు.కొత్త రేషన్ కార్డులను ప్రతి గ్రామంలోని లబ్ధిదారులకు రేషన్ షాపుల ద్వారా అందించేందుకు రెవెన్యూ అధికారులు కృషి చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి,మార్కెట్ యార్డు చైర్మన్ నల్ల హనుమంతు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు,అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు, రేషన్ షాప్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందించడమే

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తర్వాత

ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. గతంలో రేషన్ బియ్యంపై ఉన్న చిన్నచూపును తొలగించి, పేదలు కూడా గౌరవంగా నాణ్యమైన సన్నబియ్యం తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.రాష్ట్రంలో పండించిన సన్నరకం వరిధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తూ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని బియ్యంగా మార్చి అర్హులైన ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తున్నట్లు తెలిపారు.

### స్మార్ట్ కార్డుతో పారదర్శకత

ఫుడ్ సెక్యూరిటీ స్మార్ట్ కార్డు ద్వారా రేషన్ సరఫరాలో పారదర్శకత పెరుగుతుందని మంత్రి అన్నారు. కుటుంబ సభ్యుల వివరాలు, రేషన్ బియ్యం పొందిన వివరాలు డిజిటల్ విధానంలో నమోదవుతాయని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు సులభంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గతంలో కొత్త రేషన్ కార్డుల మంజూరు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు, తొలగింపు వంటి అంశాల్లో ఎదురైన ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఫుడ్ సెక్యూరిటీ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు.

### ప్రతి గ్రామంలోనే రేషన్ బియ్యం అందేలా చర్యలు

నారాయణపేట జిల్లాలో కొంతమంది లబ్ధిదారులు రేషన్ బియ్యం కోసం పక్క గ్రామాలకు వెళ్లాల్సి వస్తున్న పరిస్థితిని మంత్రి ప్రస్తావించారు. దీనివల్ల కూలి పనులు కోల్పోవడంతో పాటు ప్రయాణ ఖర్చులు భరించాల్సి వస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి "ఏ గ్రామానికి చెందిన రేషన్ కార్డుదారులు ఆ గ్రామంలోనే రేషన్ బియ్యం పొందేలా" చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా, అందుబాటులో ఉండేలా అధికారులు పనిచేయాలని కోరారు.

### రేషన్ డీలర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

రేషన్ డీలర్లు పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమాన్ని చేరవేసే కీలక భాగస్వాములని మంత్రి అన్నారు. వారి సమస్యలను ప్రభుత్వం



దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రజలు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. మహిళల సంక్షేమం, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు తదితర కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. పేద కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు."పేదవాడి ఇంట్లో ఉన్న పిల్లవాడు తినే ఆహారం, పెద్దవాడి ఇంట్లో ఉన్న పిల్లవాడు కూడా తినాలనే సమానత్వ దృక్పథంతో ప్రభుత్వం పనిచేస్తోంది. పేదల సంక్షేమం, గౌరవప్రదమైన జీవనం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ తో కలిసి మంత్రి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక,ఎస్పీ డాక్టర్ వినీత్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఆర్వో రాజేశ్వరి, ఆర్డీవో రమేష్, స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కాంత్ కుమార్, ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బాల్ రాజ్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సైదులు, అన్ని మండలాల తహసీల్దార్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, అన్ని గ్రామాలు, పట్టణాల రేషన్ షాప్ డీలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయండి

## - జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక



నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)

నారాయణపేట జిల్లాలోని రైతు సోదరులు వానకాలం 2026 సీజన్లో ఎల్ నినో ప్రభావం మూలంగా వర్షా బావ పరిస్థితులు నెలకొన సందర్భంలో రైతులు ఎక్కువ విస్తీర్ణంలో వరి పంటలు సాగు చేసి నష్టపోయే దానికంటే ముందుగానే ఇతర ఆరుతడి పంటలు సాగు చేసుకోవడం వలన తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు తీసుకుని అవకాశము ఉన్నదనీ జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు. ముఖ్యంగా ఈ సంవత్సరము వర్షాలు సరిగా పడనందున బావులు బోర్లు మరియు కుంటలు చెరువులు మరియు రిజర్వాయర్లలో తగినంత నీళ్లు లేనందున వరి పంటకు సాగు చేయడానికి అవకాశం లేదు కావున రైతులు ఈ నెల చివరి వరకు పెసర మినుములు మొక్కజొన్నలు ఉలువలు అలసంద ఆముదము నువ్వులు మరియు ప్రొద్దుతిరుగుడు పువ్వు తదితర పంటలను సాగు చేసుకోవాల్సిందిగా నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీమంతి సిహెచ్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు,జిల్లా పౌర సంబంధాల అధికారి నారాయణపేట చేజారి చేయబడింది

# చిన్నంబావి బీజేపీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**చిన్నంబావి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు కురువ చిన్న మల్లయ్య, నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యమని, వారి ఆశయాలను నేటి యువతరం కొనసాగించాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. జగ్గారి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశ సమైక్యత, సార్వభౌమత్వాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం. బెక్కెం రామలింగేశ్వర స్వామి దేవాలయానికి చెందిన సుమారు 84 ఎకరాల భూములను కాపాడాలని బీజేపీ డిమాండ్ చేసింది. నాగర్‌కర్నూల్ జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షుడు, కొల్లాపూర్ ఇన్‌చార్జి ఎల్లేని సుధాకర్‌రావు బాధిత.కుటుంబాలను బీజేపీ కార్యకర్తలతో కలిసి పరామర్శించారు.దేవాలయ భూములపై ఉన్న అనధికార ఆక్రమణలను తొలగించి, రెవెన్యూ, ఎండోమెంట్ అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాలని కోరారు. చట్టబద్ధమైన పత్రాలు ఉన్నవారికి న్యాయం చేయాలని, అక్రమ ఆక్రమణలను తొలగించాలని స్పష్టం చేశారు. దేవాలయ భూములను పరిరక్షించే వరకు ప్రజలు, భక్తుల తరపున బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు కురువ చిన్న మల్లయ్య, జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, ఓబీసీ మోర్చా నాయకుడు మేకల చెన్నయ్య యాదవ్, సంపత్‌కుమార్, వెంకటస్వామి, గణేష్‌రెడ్డి, గోపాల్‌నాయుడు, నంది శేఖర్‌రెడ్డి, పల్లె మద్దిలేటి, దాసరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.





# పదో తరగతి ఫలితాల్లో స్కూల్ టాపర్ కి 5000 రూపాయలు నగదు బహుమతి

## నారాయణపేట మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు కోట్ల రవీందర్ రెడ్డి

**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)**

శనివారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది పురవీధుల గుండా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు తిరగడం జరిగింది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ పాఠశాల విద్యార్థి అంజలికి ఈ సంవత్సరము 10వ తరగతి ఫలితాల్లో స్కూల్ టాపర్ నిలిచినది ఇందుకుగాను నారాయణపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోట్ల రవీందర్ రెడ్డి విద్యార్థినికి 5000 రూపాయలు నగదు బహుమతి ప్రోత్సహిలుగా అందించారు మరియు షేర్ అలీ స్కూల్ టాపర్ అంజలికి 1000 రూపాయలు సెకండ్ టాపర్ కృష్ణవేణి 1000 రూపాయలు అందించడం జరిగింది ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులు అందరూ కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామానికి పాఠశాల మంచి పేరు తేవాలని ఆయన కోరారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోట్ల సంగీత ఉప సర్పంచ్ లక్ష్మణ్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మరియు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మణెమ్మ ఉపాధ్యాయ బృందం మధుసూదన్ రావు భాను ప్రకాష్ మంగళ శిరీష నిర్మల శ్రీదేవి లక్ష్మణ్ నరసింహ




నరసింహులు రఘురాంరెడ్డి సాయి కుమార్ మరియు సంగీత గ్రామ యువజన సంఘ అధ్యక్షులు అంగన్వాడీ టీచర్స్ మహిళా గ్రూపులు విద్యార్థులందరూ పాల్గొన్నారు

# దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి

## - సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి

## - పెద్దపల్లిలో ఘనంగా 80వ,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**మల్దకల్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):**

గ్రామంలో 80వ,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి,అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ



స్మరించుకోవాలని అన్నారు.దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,పెద్దపల్లి గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు,డ్రమ్స్ ప్రదర్శన ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్,ఉపసర్పంచ్ లక్ష్మి నరసింహ,వార్డు సభ్యులు శివ, గుడిసె కిష్టన్న, పరుశ రాముడు, వెంకటేష్,సవారీ,ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్త,గ్రామ పెద్దలు శివన్న,ఉల్వ నరసింహ, అశోక్, మద్దిలేటి,కురువ వెంకటేష్, నరసింహ,శ్రీశైలం,పాల వెంకటేష్, రంగస్వామి,కృష్ణ,ప్రభాకర్,యువత తదితరులు పాల్గొన్నారు.

# త్యాగధనుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ సేవకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గారు నారాయణపేట జిల్లా ప్రజలకు, జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను, జీవితాలను త్యాగం చేయడం వల్లే నేడు దేశ ప్రజలంతా స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ స్వతంత్రంగా జీవిస్తున్నారని తెలిపారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకోవాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి దేశ సేవకు కృషి చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ప్రజా సేవే పోలీసుల ప్రధాన లక్ష్యం జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని ఎస్పీ అభినందించారు. ఇదే స్ఫూర్తి, ఉత్సాహంతో మరింత సమర్థవంతంగా పనిచేసి నారాయణపేట జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో, నిజాయితీతో, క్రమశిక్షణతో నిర్వర్తించాలని తెలిపారు. ప్రజల సమస్యలను సానుభూతితో విని, వారికి చట్టపరంగా తక్షణ సహాయం అందిస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందాలని సూచించారు. తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న పోలీస్ వ్యవస్థగా మంచి గుర్తింపు పొందిందని ఎస్పీ తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఆధునిక





సాంకేతికతను పూర్తిస్థాయిలో అలవర్చుకుని విధుల్లో సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆధునిక నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తున్నందున పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు కొత్త సాంకేతికత, ఆధునిక పోలీసింగ్ విధానాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. పోలీసులు ప్రజలకు చేరువగా ఉంటూ, ప్రజలతో మమేకమై విధులు నిర్వర్తించాలని ఎస్పీ సూచించారు. ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం, వారి సమస్యలను పరిష్కరించడం, శాంతిభద్రతలను కాపాడటం పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రతి ఉద్యోగి తన విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని, పోలీస్ శాఖపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా పనిచేయాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ ఉల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్ఐలు నరసింహ, విజయ్ భాస్కర్, ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల స్మృతిలో విద్యార్థులకు నగదు పురస్కారాలు, నోట్‌బుక్స్ పంపిణీ

**కృష్ణా ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)**

విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించి, వారిలో చదువుపై మరింత ఆసక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో హిందూపూర్‌కు చెందిన టీజీఎస్ఆర్టీసీ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీమతి సుధా పరిమళ తన తల్లిదండ్రుల స్మృతిలో కేజీబీవీ కృష్ణలో ప్రతిభా పురస్కారాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్ కూడా పంపిణీ చేశారు. తన జీవితంలో తల్లిదండ్రులు దివంగత శ్రీమతి సుశీల, దివంగత శ్రీ శరణప్ప తనను విద్యాభివృద్ధి వైపు నడిపించి, ఎంతో ప్రోత్సహించారని, వారి ప్రేరణను ఎప్పటికీ గుర్తుంచుకోవాలనే ఉద్దేశంతో వారి పేర్లతో ఈ పురస్కారాలను ఏర్పాటు చేసినట్లు శ్రీమతి సుధా పరిమళ తెలిపారు. ఎస్ఎస్‌సీ పరీక్షల్లో 600 మార్కులకు 557 మార్కులు సాధించిన సి. కీర్తికి దివంగత శ్రీమతి సుశీల మెమోరియల్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ ప్రైజ్ కింద రూ.6,000, 600 మార్కులకు 550 మార్కులు సాధించిన కె. శిరీషకు దివంగత శ్రీ శరణప్ప మెమోరియల్ సెకండ్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ ప్రైజ్ కింద రూ.4,000 నగదు పురస్కారాలను అందజేశారు. అదేవిధంగా విద్యార్థుల విద్యాభ్యాసానికి ఉపయోగపడేలా నోట్‌బుక్స్‌ను పంపిణీ చేసి, వారి చదువుకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ కృష్ణ స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి శాలిని, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడేలా తన తల్లిదండ్రుల స్మృతిలో సుధా పరిమళ చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని స్పెషల్ ఆఫీసర్ శాలిని, ఉపాధ్యాయులు అభినందించారు.




# అనసూయ వ్యాఖ్యలపై మహిళా మోర్చా నిరసన

## - వనపర్తిలో ఫ్లెక్సీల దహనం.. అనసూయ ఫ్లెక్సీల తొలగింపు

**వనపర్తి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):**

జై శ్రీరామ్ నినాదంపై సినీ నటి అనసూయ భరద్వాజ్ చేసినట్లు ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలపై వనపర్తి జిల్లా మహిళా మోర్చా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మత విశ్వాసాలు, భక్తుల మనోభావాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కాసం ఫ్యాషన్ దుకాణం ఎదుట ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన అనసూయ భరద్వాజ్ చిత్రాలతో కూడిన ఫ్లెక్సీలను మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు తొలగించారు. అనంతరం వాటిని దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కల్పన మాట్లాడుతూ.. కోట్లాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో పలికే 'జై శ్రీరామ్' నినాదంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం వారి విశ్వాసాలను అవమానించడమేనన్నారు. వ్యక్తిగత అభిప్రాయాలు ఎవరికైనా ఉండొచ్చని, ఇతరుల మత విశ్వాసాలను కించపరిచే హక్కు మాత్రం ఎవరికీ లేదని స్పష్టం చేశారు. సినీ ప్రముఖులు తమకున్న ప్రజాదరణను బాధ్యతగా వినియోగించుకోవాలని, మతం, విశ్వాసాలు, సంప్రదాయాలపై మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలని సూచించారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేసి అనంతరం వివరణలు ఇవ్వడం సరైన పద్ధతి కాదన్నారు. హిందూ సమాజం సహనాన్ని బలహీనతగా భావించవద్దని, ఆరాధ్య దైవాలు, విశ్వాసాలు, సంప్రదాయాలపై అనుచిత వ్యాఖ్యలను సహించేది లేదని హెచ్చరించారు. అనసూయ భరద్వాజ్ చేసినట్లు ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని, భక్తుల మనోభావాలను గౌరవించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కవిత, 17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దుప్పల్లి నిర్మల నారాయణ, మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అలివేల, జిల్లా కార్యదర్శి సరోజ, జిల్లా నాయకురాలు సుగురు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# మల్దకల్ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా సప్తాహ భజన ముగింపు

**మల్దకల్ ఆగస్టు 15(ప్రజా జ్యోతి):**

అదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గత శనివారం ప్రారంభమైన సప్తాహ భజన కార్యక్రమం శనివారంతో ఘనంగా ముగిసింది. దేవాలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాదరావు,ఈఓ సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు వివిధ గ్రామాలకు చెందిన భజన మండలి సభ్యులు ఉదయం,రాత్రి పాల్గొని హరినామ సంకీర్తనలు ఆలపించారు. ముగింపు సందర్భంగా శనివారం ఉదయం భక్తులు పాదయాత్రగా కృష్ణా నది నుంచి పవిత్ర జలాలను తీసుకువచ్చి స్వామివారి విగ్రహాలకు అభిషేకం నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు శేషంపల్లి నరసింహులు అన్నదానం చేశారు. కార్యక్రమానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ,ఏడు రోజులపాటు నిర్వహించిన సప్తాహ భజన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భజన మండలి సభ్యులకు,భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.




**భజన మండలి సభ్యులకు ఘన సన్మానం**

సప్తాహ భజన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన వివిధ గ్రామాల భజన మండలి సభ్యులను ఆలయ చైర్మన్,ఈఓ ఘనంగా సన్మానించారు. అలాగే గిరిశాచల యోగేశ్వర సంఘం కళాకారులు రాఘవేంద్రచారి,ప్రసాద్ తదితరులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

# పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణమాస ప్రత్యేక పూజలు

**ధరూర్ ఆగస్టు 15(ప్రజా జ్యోతి):**

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల గ్రామంలో కృష్ణానది తీరాన 18వ శతాబ్దంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రావణమాస ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు తెలిపారు. ఉడిపి పాలిమర్ పీఠాధిపతులు శ్రీ 1008 విద్యాదీశ శ్రీపాదులవారు,శ్రీ 1008 విద్యారాజేశ్వర శ్రీపాదులవారి ఆధ్వర్యంలో చాతుర్మాస్య మహోత్సవ ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పీఠాధిపతులచే స్వామివారికి సంస్థాన పూజలు వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రతిరోజూ బ్రహ్మముహూర్తంలో స్వామివారికి పంచామృతం,విశేష సుగంధ ద్రవ్యాలతో అభిషేకం,పుష్పాలంకరణ, తమలపాకుల పూజలను వేదమంత్రోచ్చారణల మధ్య అర్చకులు నిర్వహిస్తున్నారని తెలిపారు. సంస్థాన పూజల అనంతరం అన్నప్రసాద మందిరంలో భాగవతం, రామాయణ ప్రవచనాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం అందించి ప్రసాదాలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామి దేవస్థానం అన్నప్రసాద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయానికి విచ్చేసే ప్రతి భక్తునికి అన్నప్రసాదాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు భజనలు నిర్వహించడంతో పాటు జంట నాగులకు దీపారాధన,ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆద్య వామనాచారి,ఆద్య కిష్టాచారి,ఆద్య మద్వాచారి,వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మల్దకల్ ఎంఈఓ జి.సురేష్‌కు ఉత్తమ మండల విద్యాధికారి అవార్డు



**మల్దకల్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మల్దకల్ మండల విద్యాశాఖలో ఉత్తమ సేవలు అందించిన మండల విద్యాధికారి (ఎంఈఓ) జి.సురేష్‌కు ఉత్తమ మండల విద్యాధికారి (బెస్ట్ ఎంఈఓ) కమెండేషన్ అవార్డు లభించింది. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జి.సురేష్ అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. మల్దకల్ మండలంలో విద్యార్థుల నమోదు పెంపు,హాజరు శాతం మెరుగుదల,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, ఉపాధ్యాయుల సమన్వయం,వివిధ విద్యా కార్యక్రమాల సమర్థవంతమైన అమలు తదితర అంశాల్లో ఆయన అందిస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ మల్దకల్ పాఠశాల ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్ రాజేశ్వర్‌రెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు,మండలంలోని ఉపాధ్యాయులు, విద్యాభిమానులు జి.సురేష్‌ను అభినందించారు. ఈ అవార్డు విద్యారంగంలో మరింత ఉత్సాహంతో పనిచేసేందుకు ప్రేరణనిస్తుందని వారు పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి అంకితభావంతో సేవలందిస్తున్న జి.సురేష్‌కు ఉత్తమ ఎంఈఓ అవార్డు లభించడం మల్దకల్ మండలానికి గర్వకారణమని పలువురు అభినందనలు తెలిపారు.

# ఆగస్టు 17 నుంచి ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి

## - ప్రజల సౌకర్యార్థమే నిర్ణయం.. జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదు : కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్, ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించేందుకు ఆగస్టు 17వ తేదీ నుంచి ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. మండలంలోని ప్రజలు తమ సమస్యలు, వినతులు, ఇతర దరఖాస్తులను సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు అందజేయాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం మండల స్థాయిలోనే ప్రజావాణి నిర్వహిస్తున్నందున తమ సమస్యలు, వినతులు సమర్పించేందుకు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. మండల స్థాయిలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు, వినతులను మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించాలని కలెక్టర్ కోరారు.

# చిన్నంబావిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**చిన్నంబావి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)**




వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్‌లో పోలీసు అధికారులు, సిబ్బంది జాతీయ జెండాకు వందనం సమర్పించారు. గ్రామపంచాయతీల్లో సర్పంచులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పతాకావిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి గేయాలు, నృత్యాలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# చదువు నేర్పిన బడికి.. పూర్వ విద్యార్థుల చేయూత

## - గురుభక్తికి నిలువెత్తు నిదర్శనం

## పాఠశాలకు కుర్చీలు అందజేసిన 200203 బ్యాచ్ పూర్వ విద్యార్థులు







**చిన్నంబావి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)**

గురువులు అందించిన విద్యాబోధనను జీవితాంతం గుర్తుంచుకుని.. తాము చదువుకున్న పాఠశాలకు తమవంతు సేవ చేయాలనే సంకల్పంతో 200203 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ముందుకొచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామంలోని హైస్కూల్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సౌకర్యార్థం కుర్చీలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ గురుభక్తిని చాటుకున్నారు.తమ జీవితాలకు విద్యాబాటలు వేసిన గురువులకు ఈ సేవా కార్యక్రమాన్ని కృతజ్ఞతగా భావిస్తున్నామని పూర్వ విద్యార్థులు తెలిపారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి సహకరించడం, ఉపాధ్యాయులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం తమ బాధ్యతగా భావించి కుర్చీలను అందించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మధుసూదన్ గౌడ్, తాకేశ్వరరావు, సంపత్‌కుమార్, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థుల సేవా స్ఫూర్తిని ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.గురువుల రుణం తీర్చలేనిదే అయినా.. వారు నేర్పిన విలువలను ఆచరణలో పెట్టడమే నిజమైన గురుదక్షిణ అని పూర్వ విద్యార్థులు చాటిచెప్పారు. పాఠశాలకు అందించిన కుర్చీలు భవిష్యత్ తరాల విద్యార్థులకు ఉపయోగపడటంతో పాటు, పూర్వ విద్యార్థులకు తమ బడి, గురువులపై ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలిచాయి.గురువులను గౌరవించడం అంటే జ్ఞానాన్ని గౌరవించడమే.. పాఠశాలకు సేవ చేయడం అంటే భావితరాల భవిష్యత్తుకు బాటలు వేయడమే అనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థులు చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ఆదర్శప్రాయమని పలువురు కొనియాడారు.

# గువ్వలదిన్నెలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కేటీ దొడ్డి ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):**

మండలంలోని గువ్వలదిన్నె గ్రామంలో 80వ, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలు నెరవేరినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సాధించినట్లవుతుందని అన్నారు.బ్రిటిష్ నిరంకుశ పాలన నుంచి విముక్తి పొంది భారతీయులే దేశాన్ని స్వతంత్రంగా పరిపాలించుకునే స్వేచ్ఛను పొందడం స్వాతంత్ర్య ఉద్యమం సాధించిన గొప్ప విజయమని పేర్కొన్నారు.దేశంలోని ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం లభించినప్పుడే సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించినట్లు భావించ వచ్చున్నారు. మహిళలు అర్ధరాత్రి సైతం ఒంటరిగా స్వేచ్ఛగా,భద్రంగా ఇంటికి వెళ్లగలిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సాధించినట్లుగా భావించవచ్చని తెలిపారు.ప్రతి పౌరుడు భారత రాజ్యాంగంపై అవగాహన పెంచుకుని తన హక్కులను స్వేచ్ఛగా వినియోగించుకున్నప్పుడే స్వాతంత్ర్య ఫలాలు పూర్తిస్థాయిలో అందుతాయని అన్నారు.విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని,ఉద్యోగాలు సాధించి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు,సర్పంచ్,ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి,రాజకీయ నాయకులు,వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్‌వాడీ టీచర్లు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# చిన్నంబావి మండలంలో చిరు వ్యాపారులపై దౌర్జన్యం సరికాదు:

## - బీజేపీ రాష్ట్ర నాయకుడు ధారాసింగ్





**చిన్నంబావి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)**

ఏళ్ల తరబడి చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులపై దౌర్జన్యం చేయడం, వారి డబ్బాల ముందు రాళ్లు, మొరం గుట్టలు పోయడం, పిచ్చిమొక్కలు వేయడం సరికాదని బీజేపీ రాష్ట్ర నాయకుడు ధారాసింగ్ అన్నారు. చిన్నంబావి మండల కేంద్రంలో చిరు వ్యాపారుల డబ్బాల వద్ద జరిగిన ఘటనాస్థలాన్ని శనివారం పరిశీలించి బాధితులను పరామర్శించారు. వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ 2025 ఏళ్లుగా చిరు వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న పేదల జీవనోపాధిని దెబ్బతీయడం దారుణమన్నారు. రాజకీయ అండదండలతో వ్యాపారులను బెదిరిస్తూ డబ్బాలు తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారం ఉందని పేదలపై ప్రతాపం చూపితే బీజేపీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరుల పేరుతో చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ధారాసింగ్ ఆరోపించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన నాయకులు.. పేదల పొట్ట కొట్టే చర్యలకు పాల్పడటం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం పేదలకు అండగా నిలిచి వారి జీవనోపాధికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.మండలంలో సాగునీరు, తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వాటి పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. సింగోటం రిజర్వాయర్ నుంచి గోపాలదిన్నె రిజర్వాయర్‌కు నీటిని తరలిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రైతులకు సాగునీరు, పేదలకు ఇళ్లు, ప్రజలకు తాగునీరు అందించాల్సిన ప్రభుత్వం చిరు వ్యాపారులపై ప్రతాపం చూపడం తగదన్నారు.చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని, అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గకుండా అధికారులు, పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. సమస్యను పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎల్లేని సుధాకర్‌రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి చిరు వ్యాపారుల హక్కుల కోసం పోరాడతామని స్పష్టం చేశారు.బీజేపీ నేతల పరామర్శ:బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ధారాసింగ్, కురువ చిన్న మల్లయ్య, జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్‌రెడ్డి, గూడెం సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి, ఓబీసీ మోర్చా నాయకులు మేకల చెన్నయ్య, గణేష్‌రెడ్డి, దాసరి నారాయణ, మద్దిలేటి, సంపత్‌కుమార్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# త్యాగధనుల ఆశయ సాధనే మన ముందున్న కర్తవ్యం

## - సామాజిక రుగ్మతల నిర్మూలనకు ప్రజల్లో చైతన్యం అవసరం: మంత్రి జూపల్లి కృష్ణారావు



**మహబూబ్‌నగర్, ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, వారి ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడమే వారికి అందించే నిజమైన నివాళి అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసు, ఇతర శాఖల సిబ్బంది నిర్వహించిన పరేడ్‌ను తిలకించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీ, నేతాజీ సుభాష్‌చంద్రబోస్, భగత్‌సింగ్ తదితరులు చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. డా. బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశానిర్దేశం చేశారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కూడా ఎందరో బలిదానాలు చేశారని, సబ్బండ వర్గాలు ఉద్యమించాయని గుర్తుచేశారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

### సామాజిక రుగ్మతలపై 'ప్రభాత భేరి' :

స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తయినా సమాజంలో ఇంకా సాంఘిక దురాచారాలు, సామాజిక రుగ్మతలు కొనసాగడం బాధాకరమని మంత్రి అన్నారు. ముఖ్యంగా యువతలో కొందరు మత్తు పదార్థాలకు బానిసై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నేరాలు, ఘోరాలు, దారుణాలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

ప్రజల్లో సామాజిక చైతన్యం పెంచి మత్తు పదార్థాల వినియోగం, ఇతర సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు 'ప్రభాత భేరి' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి ప్రకటించారు. సమాజంలో మార్పు రావాలంటే ప్రభుత్వం చేపట్టే చర్యలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని ఆయన పేర్కొన్నారు.

### అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతోందని జూపల్లి కృష్ణారావు అన్నారు. పాలమూరు జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అనేక ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# ఇటిక్యాల మహిళా సమాఖ్య కార్యాలయంలో జాతీయ పతాకంపై నిర్లక్ష్యం

**అలంపూర్ డివిజన్(ప్రజాజ్యోతి)**



ఆగస్టు 15:దేశవ్యాప్తంగా 80వ,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జాతీయ పతాకం విషయంలో నిర్లక్ష్యం చోటుచేసుకోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది.ప్రభుత్వ కార్యాలయంలోనే జాతీయ పతాకం పట్ల నిర్లక్ష్యం కనిపించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జాతీయ పతాకాన్ని గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యతని,స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని గౌరవప్రదంగా ఎగురవేసి,జెండా నియమావళిని పాటించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు పేర్కొన్నారు. అయితే మహిళా సంఘాల కార్యకలాపాలకు వేదికగా ఉండాల్సిన కార్యాలయంలోనే జాతీయ పతాకం విషయంలో నిర్లక్ష్యం కనిపించడం అధికారుల పర్యవేక్షణ లోపానికి నిదర్శనమని విమర్శించారు.జాతీయ పతాకం కేవలం ఒక జెండా కాదని,అది దేశ గౌరవానికి,స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక అని ప్రజలు అన్నారు. అలాంటి జాతీయ పతాకం విషయంలో ప్రభుత్వ కార్యాలయంలో నిర్లక్ష్యం చోటుచేసుకోవడం బాధాకరమని పేర్కొన్నారు.కార్యాలయ నిర్వహణ,పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించే అధికారులు ఇలాంటి అంశాలపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఒకవైపు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో దేశభక్తి,జాతీయ గౌరవం గురించి ప్రసంగాలు చేస్తూ,మరోవైపు ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ పతాకం విషయంలో నిర్లక్ష్యం చూపడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నించారు.ఈ ఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి,నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకానికి పూర్తి గౌరవం దక్కేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి,పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని కోరారు.

---

# మృతుడి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం

**చిన్నంబావి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):**

చిన్నంబావి మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన జోగు నారాయణ (65) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబంలో విషాదం నెలకొంది. విషయం తెలుసుకున్న రాష్ట్ర బీజేపీ నాయకులు కురువ చిన్న మల్లయ్య మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గణేష్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు





# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాలి

## - దేశభక్తి, బాధ్యతాయుత పౌరసత్వ విలువలను పిల్లల్లో పెంపొందించాలి : కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, ఆగస్టు 15 ( సాక్ష్యం బ్యూరో ):**

స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు, పోరాటాల చరిత్రను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలు, అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు సమరయోధులు చేసిన పోరాటాలు, త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా చిన్నారులకు స్వాతంత్ర్య పోరాట చరిత్ర, సమరయోధుల త్యాగాలు, దేశానికి స్వాతంత్ర్యం ఎలా లభించింది, రాజ్యాంగం ద్వారా ప్రజలకు లభించిన హక్కుల గురించి వివరించాలని సూచించారు. నేడు పిల్లలు ఇంటర్నెట్, విద్య, వైద్యం తదితర అనేక సౌకర్యాలను అనుభవిస్తున్నారని, ఈ సౌకర్యాలు, హక్కులు ఎలా సాధ్యమయ్యాయో వారికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలు, త్యాగాల గురించి కుటుంబ సభ్యులు, ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలతో చర్చించడం ద్వారా వారిలో దేశభక్తి, బాధ్యతాయుత పౌరసత్వం వంటి విలువలను పెంపొందించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి ఒక్కరికీ గర్వకారణమైన, స్ఫూర్తిదాయకమైన పర్వదినమని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 80వ,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నాగర్ కర్నూల్ : ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)**

నాగర్ కర్నూల్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శనివారం 80వ,స్వా తంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు,ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలు,అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు,వివిధ సంఘాలలో త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యందు విద్యార్థులు దేశభక్తి గేయాలు, నృత్య ప్రదర్శనలు,ప్రసంగాలు చూపరులను ఆకట్టుకున్నాయి.వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.



# నర్వలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం

**నర్వ ఆగస్టు 15 ప్రజాజ్యోతి**

ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం నర్వ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో పంద్రాగస్టు ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులు మూడు రంగుల మువ్వెన జెండాలను ఎగురవేసి జండాలకు వందనం చేశారు, అంతకంటే ముందు పాఠశాల విద్యార్థులతో మండల కేంద్రంలోని పురవీధులలో భరత్ నిర్వహించారు, ఎంపీడీవో కార్యాల వద్ద ఎంపీడీవో శ్రీనివాసులు, తాసిల్దార్ కార్యాలయం వద్ద, తహసిల్దార్ మల్లారెడ్డి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై రమేష్ , గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ హనుమంత రెడ్డి, సింగల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ శ్రీనివా స రెడ్డి, ఇది చూపకేంద్రం వద్ద ఏ ఈ రాజేందర్ గౌడ్, అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ సంఘం. అధ్యక్షులు దండు అయ్యప్ప, గాంధీ విగ్రహం వద్ద సిసిందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులు, ఇదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాలలో జెండా పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు, ఈ కార్యక్రమంలో ఆ పార్టీల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# క్లాస్ మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సత్కారం

## - పురస్కారాలు అందజేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 15 ( ప్రజా జ్యోతి )**



నాగర్‌కర్నూల్ జిల్లా క్లాస్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో 10వ, తరగతి పరీక్షల్లో నాగర్‌కర్నూల్ జిల్లాలోని వివిధ మండలాల్లో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన ప్రతిభావంతులైన విద్యార్థులకు శనివారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా న ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పా ల్గొని నగదు పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇదే స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థుల్లోదాగి ఉన్న ప్రతిభను వెలికితీసి,వారిని ప్రోత్సహించడం ద్వారా సమాజంలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని,ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు నగదు పురస్కారాలు అందించడం అభినందనీయమని అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్,వైస్ చైర్మన్ బాదం రమేష్,టౌన్ ప్రెసిడెంట్ జక్కా రాజు,కౌన్సిలర్లు మొహమ్మద్ నిజ్జమొదిన్, శంకర్,విద్యార్థులు,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు మరియు క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు 'ప్రశంస'.. డీపీఆర్ఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ గన్నోజు కృష్ణయ్యకు మంత్రి జూపల్లి సత్కారం

**- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సేవా నిబద్ధతకు గుర్తింపు**

మహబూబ్‌నగర్, ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ):

విధి నిర్వహణలో అంకితభావం, ఉత్తమ సేవలు అందించినందుకు జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ (డీపీఆర్ఓ) కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ గన్నోజు కృష్ణయ్యకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక గుర్తింపు లభించింది. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవలకు గుర్తింపుగా మంత్రి జూపల్లి కృష్ణారావు ఆయనకు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల సమాచారాన్ని చేరవేయడంలో సమాచార, పౌర సంబంధాల శాఖ కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో డీపీఆర్ఓ కార్యాలయ సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని అధికారులు తెలిపారు. విధి నిర్వహణలో ప్రతిభ, క్రమశిక్షణ, సేవా నిబద్ధతకు గుర్తింపుగా ప్రశంసా పత్రం అందుకోవడం కృష్ణయ్య సేవలకు లభించిన గౌరవంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం పట్ల కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లోనూ మరింత బాధ్యతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య సమాచార వారధిగా పనిచేస్తానని తెలిపారు.



# విద్యార్థులు కష్టపడి చదివితే ఫలితం దక్కుతుంది

**- ఎస్ఎస్సి మండల టాపర్లకు పదివేల చొప్పున నగదు అందజేత**

**- నర్వ గ్రామ సర్పంచు టి హన్మంతు రెడ్డి.**


నర్వ ఆగస్టు 15 ప్రజా జ్యోతి

విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా కష్టపడి చదివితే ఫలితం దక్కుతుందని నర్వ గ్రామ సర్పంచి టి హన్మంతు రెడ్డి అన్నారు.నర్వ మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొన్నారు.గత సంవత్సరం లో ప్రకటించిన విధంగానే పదవ తరగతి పరీక్షల్లో 550 కి పైగా మార్కులు సాధించిన ముగ్గురు టాపర్లకు కే పల్లవి,కే శిరీష,జీ ప్రసన్న లకు ఒక్కొక్కరికి రూ 10 వేల చొప్పున నగదు ప్రోత్సాహక చెక్కులను ఈ చెక్కులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత,"అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ" చైర్మన్ సంతోష మరియు గ్రామ ప్రముఖుల సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ ఈ ప్రోత్సాహకం విద్యార్థుల ఉన్నత చదువులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, భవిష్యత్తులో 560 మార్కులకు పైగా సాధించిన వారికి కూడా రూ.10,000/- క్యాష్ ప్రైజ్ ఇస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మధుసూదన్,మన్యం రాజు,శ్రీశైలం, మల్లేష్, అబ్దుల్ సలీం, శ్రీనివాసులు,మురళి, ప్రసాద్, యాదమ్మ, స్నేహ,విజయ్ కుమార్,సురేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వార్డు మెంబర్లు లక్ష్మి, భాగ్యలక్ష్మి, సంగం ఐలన్న,పాఠశాల పూర్వపు చైర్మన్ అయ్యన్న, పూర్వ విద్యార్థి ఆర్. అయ్యన్న, తిమ్మకోళ్ల శ్రీనివాసులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళా సంఘాలకు రూ.143 కోట్ల బ్యాంకు రుణాలు

**- స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన సాధించాలి: మంత్రి జూపల్లి కృష్ణారావు**




మహబూబ్‌నగర్, ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ):

మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, అందిస్తున్న రుణాలు, శిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు స్వయం ఉపాధి రంగంలో ముందుకు సాగాలని రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం మహబూబ్‌నగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా మంజూరైన రుణాలకు సంబంధించిన ఆర్థిక సహాయాన్ని మంత్రి పంపిణీ చేశారు. జిల్లాలోని 1,219 మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.143 కోట్ల రుణాలను మంత్రి మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. మహిళా సంఘాలు ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు ఇతర మహిళలకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.

**559 కుటుంబాలకు రూ.1.11 కోట్ల ఆర్థిక సహాయం:**

నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ కింద 559 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున మొత్తం రూ.1.11 కోట్ల ఆర్థిక సహాయాన్ని మంత్రి పంపిణీ చేశారు. అలాగే స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించే కార్యక్రమాల్లో భాగంగా 350 మందికి టైలరింగ్ శిక్షణ సర్టిఫికెట్లు, 25 మంది విద్యార్థులకు సైకిళ్లు, 14 మంది లబ్ధిదారులకు స్కూటర్లు అందజేశారు. మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. నైపుణ్యాలను పెంపొందించుకుని ఆర్థికంగా ఎదగడంతో పాటు కుటుంబ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి మహిళలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, ఎస్పీ డి. జానకి, మేయర్ మమత, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ బాలకోటి, అదనపు కలెక్టర్లు మధుసూదన్ నాయక్, జె.ఎల్.బి. హరిప్రియ, అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులతో పారదర్శకంగా రేషన్ పంపిణీ

## - లబ్ధిదారులకు సేవలు మరింత సులభతరం.. అవినీతికి తావులేని వ్యవస్థకు శ్రీకారం : మంత్రి జూపల్లి కృష్ణారావు

**మహబూబ్‌నగర్, ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

స్మార్ట్ రేషన్ కార్డులతో రేషన్ పంపిణీ వ్యవస్థను మరింత సులభతరం చేసి, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రేషన్ కార్డుల జారీకి ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. గత పదేళ్లలో కొత్త రేషన్ కార్డుల జారీ జరగలేదని, ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 1.05 కోట్లకు పైగా స్మార్ట్ కొత్త రేషన్ కార్డులను జారీ చేసినట్లు తెలిపారు. కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం ద్వారా అదనంగా సన్నబియ్యం అందించే చర్యలు చేపట్టినట్లు చెప్పారు.మహబూబ్‌నగర్ జిల్లాలో కొత్తగా మంజూరైన కార్డులతో కలిపి మొత్తం 2,79,523 రేషన్ కార్డులు, వాటి ద్వారా 9,61,377 మంది లబ్ధిదారులు ఉన్నారని మంత్రి వెల్లడించారు.

### డిజిటల్ రేషన్ కార్డులతో పారదర్శకత:

సాంకేతికతను వినియోగించి రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులుగా మార్చినట్లు మంత్రి తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల్లో మార్పులు, కొత్త సభ్యుల చేరిక, వివాహం అనంతరం పేర్ల మార్పు వంటి ప్రక్రియలను సులభతరం చేయడమే స్మార్ట్ రేషన్ కార్డుల ప్రధాన ఉద్దేశమన్నారు. రేషన్ దుకాణాలకు ప్రభుత్వం సరఫరా చేసిన సరుకులు, వాటి నిల్వలు, లబ్ధిదారులకు పంపిణీ చేసిన సరుకుల వివరాలను పారదర్శకంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. స్మార్ట్ కార్డులోని వివరాలను లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో పరిశీలించుకోవచ్చన్నారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగాన్ని అరికట్టి, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించడంతో పాటు అవినీతికి అవకాశం లేకుండా చేయడమే ఈ విధానం లక్ష్యమని స్పష్టం చేశారు.గత రెండున్నరేళ్లలో ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యానికి బోనస్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. అర్హులకు కొత్త పెన్షన్లు అందించేందుకు కూడా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం కొనసాగిస్తోందని స్పష్టం చేశారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకుని పిల్లలు జ్ఞానాన్ని పెంపొందించుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.

### స్మార్ట్ కార్డుతో సేవలు మరింత సులభం: ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ పేదల ఆహార భద్రత, ఆరోగ్య భద్రతకు రేషన్ కార్డు ఎంతో కీలకమన్నారు. గతంలో కొత్త రేషన్ కార్డులు జారీ కాకపోవడంతో అనేక కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యాయని తెలిపారు.దేవరకద్ర నియోజకవర్గంలోని ఆరు




మండలాల్లో 63,367 రేషన్ కార్డులు ఉండగా, వాటిలో సుమారు 20 వేల కొత్త రేషన్ కార్డులు ఉన్నాయని చెప్పారు. మే 31 వరకు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే కుటుంబ సభ్యుల వివరాలు మొబైల్‌లో కనిపిస్తాయని ఎమ్మెల్యే వివరించారు. కొత్త సభ్యుల చేరిక, అర్హత మేరకు పేర్ల తొలగింపు వంటి ప్రక్రియలను సైతం సులభతరం చేసినట్లు తెలిపారు. స్మార్ట్ కార్డులను ట్యాంపరింగ్ చేయడం, నకిలీ కార్డులు రూపొందించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### వివరాల పరిశీలన సులభం: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కోటికి పైగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా కుటుంబ సభ్యుల వివరాలను ఎప్పుడైనా సులభంగా పరిశీలించుకోవచ్చని తెలిపారు.పేర్ల చేర్పులు, తొలగింపులకు సంబంధించిన వివరాలను కూడా తెలుసుకునే అవకాశం ఉండటంతో లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గుతుందని చెప్పారు. రేషన్ డీలర్లకు కూడా లబ్ధిదారుల వివరాలను స్పష్టంగా తెలుసుకోవడం సులభమవుతుందని పేర్కొన్నారు. లబ్ధిదారులు స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, మేయర్ జి. మమత, భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ మూడావత్ బాలకోటి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్మార్ట్ రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

---

# మండలమంతా మువ్వన్నెల సందడి ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

## - ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల తో పాటు పాఠశాల ల్లో జెండా పండుగ.




**మహమ్మదాబాద్ ఆగస్టు 15(ప్రజా జ్యోతి )**

మహమ్మదాబాద్ మండలం లోని బాలుర ఉన్నత పాఠశాల, మండల రెవెన్యూ కార్యాలయం పోలీసు స్టేషన్ తో పాటు నంచర్ల, మొకర్లబాద్, చౌదర్పల్లి, గాదిర్యాల్ గ్రామాల్లో ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లు ప్రాథమిక పాఠశాల ల్లో 80 వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండలం లోని పలు ప్రభుత్వ పాఠశాల ల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలతో దేశభక్తిని చాటుకున్నారు.మండలం లోని ఏ టి ఆర్ పాఠశాల విద్యార్థుల దేశ నాయకుల వేష దారణ ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది.

# బడి పిల్లల సంక్షేమనికి మరో ముందడుగు

## విద్యార్థులకు ప్లేట్స్ అందజేసిన సర్పంచ్ అనూష సతీష్ రెడ్డి

**మహమ్మదాబాద్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి )**

మహమ్మదాబాద్ మండలం లోని చౌదర్పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల లోని గ్రామ సర్పంచ్ సుంకిరెడ్డి అనూష సతీష్ రెడ్డి విద్యార్థుల కు ప్లేట్లు మరియు పలకలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌదర్పల్లి గ్రామ అభివృద్దే తమ ధ్యేయమని భవిష్యత్ లో గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమం లోసర్పంచ్ అనూష సతీష్ రెడ్డి తో పాటు గ్రామ పంచాయతి కార్య దర్శి రామాదేవి,సుంకిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,పి ఏ సి ఎస్ డైరెక్టర్ బాల ముకుందం వార్డు మెంబర్ల తో పాటు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.



# సంక్షేమం.. అభివృద్ధికి అద్దం పట్టిన ప్రభుత్వ శాఖల స్టాళ్లు

## - ఆకట్టుకున్న ప్రదర్శనలు.. ఉత్తమ స్టాళ్లకు మంత్రి జూపల్లి చేతుల మీదుగా బహుమతులు

**మహబూబ్‌నగర్, ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మహబూబ్‌నగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అద్దం పట్టాయి. రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి శనివారం స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలు ప్రజలకు అందిస్తున్న సేవలు, అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను మంత్రి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ (డీఆర్‌డీఏ) స్టాల్‌లో స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన వివిధ ఉత్పత్తులను పరిశీలించారు. వి.బి.జీ. రాంజీ, పీఎం కేఎస్‌వై, స్వచ్ఛ భారత్ పథకాల కింద చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ఫొటో ప్రదర్శనను వీక్షించారు. చేనేత, జౌళి శాఖ స్టాల్‌లో చేనేత కార్మికులు రూపొందించిన వస్త్రాలను పరిశీలించి వారి నైపుణ్యాన్ని అభినందించారు. మెప్మా స్టాల్‌ను సందర్శించి పట్టణ పేదరిక నిర్మూలన కోసం సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అటవీ, వైద్యారోగ్య, విద్య, విద్యుత్, వ్యవసాయ, మత్స్య, రోడ్లుభవనాలు, ట్రాఫిక్ పోలీస్, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కూడా మంత్రి సందర్శించారు. ఆయా శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులతో చర్చించారు.

**మెప్మా స్టాల్‌కు ప్రథమ బహుమతి:**

స్టాళ్ల ప్రదర్శనలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ ప్రథమ బహుమతి సాధించింది. పోలీస్ శాఖ స్టాల్‌కు ద్వితీయ బహుమతి, మత్స్యశాఖ స్టాల్‌కు తృతీయ బహుమతి లభించాయి. ఉత్తమ స్టాళ్ల నిర్వాహకులకు మంత్రి జూపల్లి కృష్ణారావు బహుమతులు అందజేసి అభినందించారు.

**ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు:**

వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులు, ఉద్యోగులను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశంసా పత్రాలు, సర్టిఫికెట్లతో సత్కరించి అభినందించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఉద్యోగులు మరింత అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, ఎస్పీ దరావత్ జానకి, మేయర్ మమత, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ బాలకోటి, అదనపు కలెక్టర్లు మధుసూదన్ నాయక్, జె.ఎల్.బి. హరిప్రియ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# వేడుకగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## - స్మార్ట్ రేషన్ కార్డులతో పేదలకు భరోసా
## - పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట
## - ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలో సుమారు 1.05 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డులు అర్హులైన కుటుంబాలకు అందిస్తున్నట్లు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి పేర్కొన్నారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలోని 20 మండలాల్లో 2, 77, 457 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసేందుకు కార్యక్రమా న్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు.స్వాతంత్ర్యానికి ముందు దేశంలో అక్షరాస్యత శాతం చాలా తక్కువగా ఉండేదని,స్వాతంత్ర్యం అనంతరం ప్రభుత్వాలు విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో అక్షరాస్యత గణనీయంగా పెరిగిందని ప్రస్తుతం తె లంగాణలో అక్షరాస్యత 64 శాతానికి చేరుకోవడం రాష్ట్రంలో సాధించిన అభివృద్ధికి ఓ నిదర్శనమని విద్య,వైద్యం,ఆహార భద్రతతో పాటు పేదప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు వరుసగా వచ్చిన ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశాయని,పేద ప్రజలకు నిత్యావసర సరుకులను అందుబాటులోకి తీసుకురావడంలో రేషన్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందన్నారు.రేషన్ దుకాణాల ద్వారా సబ్సిడీ ధరలకు బియ్యం,ఇతర నిత్యావసర సరుకులను అందించడం వల్ల పేద కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని,గతంలో బియ్యంతో పాటు నూనె,పప్పు,కారం,ఉప్పు తదితర నిత్యావసర వస్తువులను కూడా రేషన్ దుకాణాలద్వారా అందించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న ఆహార ధాన్యాల పంపిణీ పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంలో ఎంతో దోహదపడుతోందని స్మార్ట్ రేషన్ కార్డు కేవలం రేషన్ సరుకులు పొందేందుకు మాత్రమే కాకుండా పేద కుటుంబాలకు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు,విద్య, వైద్యం,ఆరోగ్య సేవలు తదితర ప్రయోజనాలు పొందేందుకు ముఖ్యమైన ఆధారంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అర్హత ఉన్నప్పటికీ ఇంతకాలం రేషన్ కార్డులు పొందలేకపోయిన కుటుంబాలను గుర్తించి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందించడంతో ప్రభుత్వ సంక్షేమపథకాలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరువ చేస్తున్నామని,రైతుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. నీటి లభ్యత,మార్కెట్ పరిస్థితులు,భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సన్న రకాల వరి సాగును ప్రోత్సహిస్తున్నట్లు



తెలిపారు.ప్రభుత్వం గుర్తించిన సన్న రకాలలో ప్రస్తుతం అధిక సంఖ్యలోరైతులు ఏడు రకాల సన్నాలను సాగు చేస్తున్నారని,సన్నరకాల ధాన్యాన్ని పండించే రైతులకు ప్రోత్సాహకంగా క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తూ ధాన్యసేకరణ చేపడుతున్నామని రానున్న రబీ సీజన్‌లో రైతులు సన్న రకాల సాగుపై దృష్టి సారించి ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం గృహ నిర్మాణానికి ఒక్కో కుటుంబానికి ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు.ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పేద,మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అందించాలనే ఉద్దేశంతోనే స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందేలా చర్యలుచేపట్టిందని జిల్లా లో పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మన్, రజిత మల్లేష్, అదనపు కలెక్టర్లు చేన్నయ్య,దేవ సహాయం, వివిధ శాఖల అధికారులు,ఆర్డీవోలు,తాసిల్దార్లు,డీలర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.